బెల్లయ్యనాయక్‌ను సన్మానిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

హామీలన్నీ అమలు చేస్తాం

నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తాం : ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్, జూలై 28: ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఎస్టీ షెడ్యూల్డ్ ట్రైబ్ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్‌కు ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో సన్మాన సభ నిర్వహించారు. బెల్లయ్యనాయక్ దంపతులను కాంగ్రెస్ జిల్లా నాయకుడు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ప్రజా సంఘాల నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేదకు న్యాయం జరిగేలా సంక్షేమ ఫలాలు అందిస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. అనంతరం బెల్లయ్యనాయక్ మాట్లాడుతూ అనేక ఏళ్ల నుంచి ప్రజా ఉద్యమాల్లో ఉండి పని చేశానని, ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉంటూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్‌చంద్రారెడ్డి, చుక్కల ఉదయ్‌చందర్, పార్టీ అర్బన్ ప్రెసిడెంట్ గణపురపు అంజయ్య, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, దస్రునాయక్, ముంజాల రాజేందర్‌గౌడ్, ఎమ్మార్పీఎస్, మండలస్థాయి నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

కేసముద్రం, జూలై 28: మండలంలోని ఉప్పరపల్లికి చెందిన పెద్ది పూలమ్మ శనివారం రాత్రి మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. పూలమ్మ పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, నాయకులు దస్రూనాయక్, దయాకర్, వెంకటేశ్వర్లు, విజేందర్, ఉపేందర్, వెంకన్న, రవీందర్ ఉన్నారు.

బియ్యం పంపిణీ

మండలంలోని కల్వల గ్రామానికి చెందిన కత్రోజు సోమయ్య, చెక్కల పూలమ్మ, బానోత్ రామిలి, ఆరెపు సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంజ సంజీవరెడ్డి పరామర్శించారు. మృతుల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. అనంతరం ఒక్కొక్కరికి 50 కిలోల చొప్పున బియ్యం అందించారు. కార్యక్రమంలో గండి శ్రీనివాస్, పెరుమాండ్ల ఎల్లగౌడ్, గంట బాలకృష్ణారెడ్డి, కొంతం శ్రీనివాస్, భూక్యా మల్సూర్, భిక్షం, శ్రీనివాస్, యాదగిరి, శేఖర్‌రెడ్డి, దినేశ్, రాజు, శరత్ ఉన్నారు.

ఆశ వర్కర్లకు రూ.18వేల వేతనం ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్, జూలై 28: ఆశ వర్కర్లకు నెలకు రూ. 18వేల వేతనం అందించాలని ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి అన్నారు. ఆదివారం పట్టణంలోని పెరుమాండ్ల జగన్నాథ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో 30వేల మంది ఆశ వర్కర్లు పని చేస్తున్నారని, వారికి మళ్లీ పరీక్ష పెట్టాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు.

జిల్లా నూతన కమిటీ ఎన్నిక

పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సీఐటీయూ అనుబంధ ఆశ యూనియన్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా కుంట ఉపేందర్, అధ్యక్షుడిగా రమణ, ప్రధాన కార్యదర్శిగా ఉపేంద్ర, కోశాధికారిగా సుజిత, ఉపాధ్యక్షులుగా విజయ, సభ్యులుగా లత, జ్యోతి ఎన్నికయ్యారు.

'మురళీచారి మృతి ఉద్యమాలకు తీరనిలోటు'

మహబూబాబాద్ రూరల్, జూలై 28: పట్టణంలోని గిరిప్రసాద్ నగర్‌కాలనీలో నివసించే మురళీచారి మృతి ఉద్యమాలకు తీరని లోటు అని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆకుల రాజు అన్నారు. ఆదివారం కాలనీలో మురళీచారి సంతాప సభ నిర్వహించి, ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన వెంట రాజమౌళి, నాగన్న, వెంకన్న, లింగన్న, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

దంతాలపల్లి, జూలై 28: మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నాయిని రఘునందన్‌రెడ్డి సతీమణి విజయలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె బంధువైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి విజయలక్ష్మి పార్థివదేహంపై ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వసతి గృహాల సమస్యలు పరిష్కరించాలి

చిన్నగూడూరు(మరిపెడ), జూలై 28: జిల్లాలోని వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జిన్నా లచ్చయ్య అన్నారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను సంఘ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని అనంతరం మాట్లాడారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. సంక్షేమ హాస్టళ్లలో మరుగుదొడ్ల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్నదని, నూతన విద్యార్థులకు నేటికీ నోట్‌బుక్స్, బెడ్‌షీట్స్, యూనీఫాం, ప్లేట్లు, గ్లాసులు ఇవ్వలేదన్నారు. సంబంధిత అధికారులు చొరవ చూపి సంక్షేమ హాస్టళ్లలో వసతులు కల్పించాలని కోరుతున్నారని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

WANTED

jobs Apply Now!

★Wanted PRO's for MBBS in Abroad Education. Please Contact Phone No. 8121554649.
NTW-314856

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565
MAHABUBABAD
9182777557

గుంతల పూడ్చివేత

చిన్నగూడూరు(మరిపెడ), జూలై 28: మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మరిపెడ–ఖమ్మం హైవేపై ఏర్పడిన గుంతలను మారుతి మోటార్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం పూడ్చివేశారు. ఈ సందర్భంగా షోరూం మేనేజింగ్ డైరెక్టర్ గంధ్ర గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ హైవేపై ప్రమాదాల నివారణకు తమ వంతు కృషి చేస్తున్నట్లుతెలిపారు. జన సమూహాల వద్ద అతివేగంగా వాహనాలను నడుపవద్దని సూచించారు. కార్యక్రమంలో షోరూం ఇన్‌చార్జి అశోక్‌రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

అద్దెకు ఆర్టీసీ బస్సులు

మహబూబాబాద్ రూరల్, జూలై 28: శుభకార్యాలు, విహార యాత్రలకు టీజీ ఆర్టీసీ మానుకోట డిపో నుంచి బస్సులను అద్దెకు ఇస్తున్నట్లు డిపో మేనేజర్ శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టులో పెళ్లిళ్లు అధికంగా ఉన్నాయని, బస్సులు కావాల్సిన వారు తక్కువ ఖర్చుతో ఇస్తామన్నారు. వివరాల కోసం 99482 14022 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

అక్రమ వెంచర్లు.. గుంటల్లో రిజిస్ట్రేషన్..!

- స్లాట్ ఓకే అయినా తహసీల్దార్ కిరికిరి ?
- రెవెన్యూ శాఖలో ఆగని వసూళ్ల దందా
- పెద్దవంగర తహసీల్దార్ కార్యాలయంలో ముడుపులిస్తేనే ఏ పనైనా?
- ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలు

పెద్దవంగర, జూలై 28 : ధరణిలో స్లాట్ ఓకే అయినా రిజిస్ట్రేషన్‌కు తహసీల్దార్ కిరికిరి పెట్టడంతో రిజిస్ట్రేషన్ దారులు తలలు పట్టుకుంటున్నారు. రిజిస్ట్రేషన్ కోసం మళ్లీ రాలేక.. చేసేదేమి లేక అడ్డదారిలో ముడుపులు చెల్లిస్తూ పని కానిచ్చేసుకుంటున్నారు మండల ప్రజలు. ఇలా ఒక్క భూ రిజిస్ట్రేషన్లే కాదు.. తహసీల్దార్ కార్యాలయంలో ఏ పని కావాలన్నా మొదట ముడుపులు ముట్టజెప్పాల్సిందేనని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. లేదంటే ఆ సర్టిఫికెట్ కావాలి.. ఈ సర్టిఫికెట్ కావాలంటూ అధికారుల నుంచి కిరికిరి ఎదుర్కోవాల్సిందే. భూముల రిజిస్ట్రేషన్‌నకు సంబంధించి లోన్లు ఉన్నా, ఎలాంటి తప్పిదాలు ఉన్నా, గిఫ్ట్ రిజిస్ట్రేషన్, భాగస్వామ్య పంపకం (పార్టేషన్), రైతు చనిపోతే (సక్‌సేషన్)కుటుంబ సభ్యులపై భూమి మార్పిడి, మ్యుటేషన్, గుంటల్లో భూమి రిజిస్ట్రేషన్ తదితర ఏ పని కావాలన్నా మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర తహసీల్దార్ కార్యాలయంలో పనికో రేటును నిర్ణయించి బహిరంగగానే డబ్బులను అడుగుతున్నారని ప్రజలు వాపోతున్నారు.

అక్రమ వెంచర్‌లో హద్దురాళ్లను తొలగించి ఫ్లెక్సీని ఏర్పాటు చేస్తున్న జేపీఎస్, సిబ్బంది (ఫైల్)

అనుమతి లేకుండానే వెంచర్లు..

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం గంట్ల కుంట గ్రామంలో ఓ సర్వే నంలో 2.1450 ఎకరాల్లో అనుమతి లేకుండా చేసిన వెంచర్‌లో 2 గుంటల చొప్పున భూమిని ఇద్దరు వ్యక్తులపై రిజిస్ట్రేషన్ చేశారు. గత ఏప్రిల్ 03న గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బందితో కలిసి వెళ్లి అక్రమంగా చేసిన వెంచర్‌లో ఏర్పాటు చేసిన హద్దు రాళ్లను తొలగించి, 'భూమిని కొనుగోలు చేయరాదు.. ప్రభుత్వ అనుమతి లేదు' అని ఫ్లెక్సీని సైతం ఏర్పాటు చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా.., తహసీల్దార్ కార్యాలయంలో మాత్రం రిజిస్ట్రేషన్ చేశారు. అక్రమంగా చేసిన వెంచర్ ప్లాట్లు అని తెలిసి ఈ నెల 8న ఇద్దరు వ్యక్తులు ధరణిలో స్లాట్ బుక్ చేసుకొని రావడంతో రిజిస్ట్రేషన్ కాదని చెప్పడం జరిగిందని సమాచారం. ఈ నేపథ్యంలో ఇద్దరు వ్యక్తులు ఈ నెల 12న తహసీల్దార్ కార్యాలయంలో 2 గుంటల చొప్పున ఇద్దరి పేర రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దీని తహసీల్దార్‌ను వివరణ కోరగా.. ఇద్దరు వ్యక్తులు బాట కోసం కొనుగోలు చేయడం జరిగిందని చెప్పడంతో రిజిస్ట్రేషన్ చేసినట్లు చెప్పారు. నిజానికి ఇద్దరు వ్యక్తులకు అక్కడ తీసుకున్న భూమికి చుట్టు పక్కల ఎలాంటి భూమితో సంబంధం లేదు. కానీ తహసీల్దార్ మాత్రం బాట అని వివరణ ఇచ్చారు. అలాగే పంచాయతీ కార్యదర్శిని, ఎంపీవోను వివరణ కోరగా గ్రామాల్లో 2గుంటలు రిజిస్ట్రేషన్ అంటే రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టి రిజిస్ట్రేషన్ చేయాలని తెలిపారు. రెవెన్యూ, జిల్లా ఉన్నతాధికారులకు అక్రమంగా వెంచర్ చేశారని ఏమైనా రిపోర్టు ఇచ్చారా అని వివరణ కోరితే మేము ఎలాంటి రిపోర్టు ఇవ్వలేదని తెలిపారు. అంటే అక్రమార్కులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. వీటితో పాటు కల్యాణ లక్ష్మి, పోలియో పహనీ, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌తోపాటు ఏ ఇతర పత్రాలు కావాలన్నా తహసీల్దార్ కార్యాలయంలో ముడుపులు ముట్టజెప్పాల్సిందేనని మండల ప్రజలు చెబుతున్నారు.

సామాజిక సేవే లయన్స్ లక్ష్యం

తొర్రూరు, జూలై 28: సమాజంలో అవసరార్థులకు సేవలు అందించడమే లయన్స్ క్లబ్‌ల లక్ష్యమని లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ డాక్టర్ కే రాజేందర్‌రెడ్డి అన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ వినాయక ఫ్రెండ్స్ తొర్రూరు చార్టర్ ప్రెసిడెంట్ కందగట్ల సోమశేఖర్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ఎల్‌వైఆర్ గార్డెన్ రోడ్డులో కేక్‌కట్ చేసి అల్పాహార వితరణ, గో సేవ కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని అమ్మాపురం రహదారిలో 50 మొక్కలు నాటారు. వివాహ, పుట్టినరోజు సందర్భంగా సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ సెక్రటరీ లయన్ రేవూరి వెంకన్న, జోనల్ చైర్మన్ లయన్ రేవూరి శ్రీదేవి, ప్రెసిడెంట్ పద్మం యాదగిరి, సెక్రటరీ చిలకమారి రామచంద్రయ్య, ట్రెజరర్ తల్లాడి హీరాదర్, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ బుదారపు శ్రీను, వనం మోహన్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

గార్ల, జూలై 28: విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో సరిపడా నిధులు కేటాయించలేదని పీడీఎస్‌యూ నాయకులు ఆదివారం మద్దివంచలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ మండల కార్యదర్శి మహేశ్ మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థికి ఉన్నత విద్య అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు సాయి, చింటూ, వినయ్, పవన్, పాల్గొన్నారు.

గురుకులానికి సొంత భవనం నిర్మించాలి

మహబూబాబాద్ రూరల్, జూలై 28: పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రావణ్ అన్నారు. ఆదివారం పాఠశాలను ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించారు. సరైన తరగతి గదులు, వసతులు లేవని, సంబంధిత అధికారులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో లోకేశ్, వికాస్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

శ్రీనివాస్ (ఫైల్)

గార్ల, జూలై 28: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన శేరిపురం మర్రిగూడెం చవిటి తండాలో ఆదివారం జరిగిందిన ఎస్సై జీనత్‌కుమార్ కథనం ప్రకారం.. చిన్నబంజరకు చెందిన బానోత్ శ్రీనివాస్ (23) చవిటి తండాకు చెందిన ధరావత్ సుమతిని పెళ్లి చేసుకొని అక్కడే కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 25న బైక్ ఫైనాన్స్ విషయంలో భార్యా భర్తల మధ్య గొడవ జరిగింది. దీంతో శ్రీనివాస్ గడ్డిమందు తాగగా, కుటుంబ సభ్యులు మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. మృతుడి అన్న బానోత్ హనుమంతు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మహబూబాబాద్ శివారులో..

మహబూబాబాద్ రూరల్ : చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన మండల శివారులో ఆదివారం జరిగింది. రూరల్ ఎస్సై దీపికారెడ్డి కథనం ప్రకారం.. ముడుపుగల్‌కు చెందిన నలమాస నాగేశ్వరరావు (50) వ్యవసాయ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. కొంత కాలంగా పని చేయడం లేదని భార్య పద్మ మందలించడంతో రెండ్రోజుల క్రితం పురుగుల మందు తాగాడు. ఏరియా దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య పద్మ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి

కేసముద్రం, జూలై 28: గ్రామ పంచాయతీల్లో పనిచేసే కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. జీపీ కార్మికులకు నెలకు రూ.26వేల వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30న హైదరాబాద్‌లో నిర్వహించే ధర్నాకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో టేకుల శ్రీనివాస్, బిర్రు కనకలక్ష్మి, లింగాడపు యాకయ్య, కొంగర కవిత, తేళ్ల సుజాత, సగురం సుమలత, దుర్గం వెంకన్న, సంజీవ, లలిత తదితరులు ఉన్నారు.

బీసీ కాలనీలో చోరీ

మహబూబాబాద్ రూరల్, జూలై 28: పట్టణ శివారు బీసీ కాలనీలోని ఓ ఇంట్లో ఆదివారం చోరీ జరిగింది. టౌన్ ఎస్సై విజయ్‌కుమార్ కథనం ప్రకారం.. బీసీ కాలనీకి చెందిన సూడి సరిత తమ కుటుంబ సభ్యులు ఊరికి వెళ్లగా, ఇంట్లో మూడు గదులకు తాళం వేసి మరో గదిలో నిద్రిస్తున్నది. అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి బీరువాలోని తులం బంగారం, ఏడు తులాల వెండి, ల్యాప్‌ట్యాప్‌ను అపహరించినట్లు తెలిపారు. బాధితురాలు సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రాజసుకన్య దంపతులను సన్మానిస్తున్న సేవా తరుణి ప్రతినిధులు

ఉత్తమ సేవలందించిన వారికి గుర్తింపు

తొర్రూరు, జూలై 28: ప్రభుత్వ ఉద్యోగిగా ఉత్తమ సేవలు అందించిన వారికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ నాగిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని లయన్స్ భవన్‌లో నిర్వహించిన సీహెచ్ రాజసుకన్య ఉద్యోగ విరమణ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలన్నారు. సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలే శరణ్యమన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ ఎం బచ్చయ్య, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీశైలం, విష్ణువర్ధన్‌రెడ్డి, పూర్వ ప్రధాన కార్యదర్శి సూరం ఉపేందర్‌రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు వినోద్‌రెడ్డి, సోమ గోవర్ధన్, జిల్లా బాధ్యులు కొలుపుల శ్రీనివాస్, ఉప్పలయ్య, రమేశ్, ఐలయ్య, మండల, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇండ్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి

లబ్ధిదారులు ధర్నా

కేసముద్రం, జూలై 28: మండలంలోని మహిమూద్‌పట్నంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన స్థలంలో ఇండ్లు నిర్మించుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ లబ్ధిదారులు ఆదివారం తొర్రూరు ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కొందరికి ఇండ్ల స్థలాలు పంపిణీ చేసిందని, ఆ స్థలంలో కొందరు ఇండ్లు నిర్మించుకోగా, మరికొందరు నిర్మించుకోలేదన్నారు. 2016లో లోకాయుక్త ఇండ్ల స్థలాల పట్టాలను రద్దు చేశారని, గత ప్రభుత్వం 2023లో 45 మందికి ఈ భూములో పట్టాలు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ నాయకుల ఒత్తిడితో అధికారులు ఇంటి నిర్మాణ పనులను నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇండ్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భూక్యా రమేశ్, జాటోత్ యాకూబ్, బోడ విజేందర్, జాటోత్ వాల్యా, వాంకుడోత్ వెంకన్న, లకావత్ నరేశ్, భోజ్య తదితరులు ఉన్నారు.

సస్పెన్షన్‌ను రద్దు చేయాలి

డోర్నకల్, జూలై 28: కల్లూరు మండలం పేరువంచ హైస్కూల్‌లో ఆంగ్ల ఉపాధ్యాయురాలు డీ శిరీషపై అక్రమ సస్పెన్షన్‌ను రద్దు చేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు రాజ్యలక్ష్మి, శ్యామల మాలతి, ఖమ్మం డీఈవోను కోరారు. ఆదివారం మండల కేంద్రంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి సమావేశంలో వారు మాట్లాడారు. ఉపాధ్యాయురాలు 23 ఏళ్లుగా విద్యార్థుల అభివృద్ధికి విశేష సేవలందించారన్నారు. డీఈవో విచారణ చేయకుండా, ఫిర్యాదు చేయనప్పటికీ సస్పెన్షన్ విధించడం సరికాదన్నారు. టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, యూటీఎఫ్ సభ్యులు అమీనా, రేణుక, నామ వెంకటేశ్వర్లు, వివేక్, ఎస్ శ్రీను, సాహెబ్ అలీ, శంకర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వినియోగదారులకు అండగా ఉంటాం

ఫిర్యాదు చేస్తున్న బాధితుడు రాజేశ్వర్‌రావు

తొర్రూరు, జూలై 28: వినియోగదారులను మోసం చేస్తే చూస్తూ ఊరుకోబోమని, వారికి అండగా ఉంటామని వినియోగదారుల సమాచార కేంద్ర జిల్లా కన్వీనర్ డాక్టర్ వింజమూరి సుధాకర్ అన్నారు. వరంగల్‌కు చెందిన రాజేశ్వర్‌రావు రామ్‌కీ కంపెనీ గృహ నిర్మాణ విల్లాలో రూ.56లక్షల ఒప్పందంతో ఇల్లును కొనుగోలు చేసి, మొదటి రెండు విడుతల్లో రూ.12లక్షల చొప్పున రూ.24 లక్షలు చెల్లించాడు. అనంతరం సంస్థ ఇంటి నిర్మాణం పూర్తిచేసి కొనుగోలుదారుడికి అప్పగించింది. రిజిస్ట్రేషన్ కోసం సంస్థ ప్రతినిధులను సంప్రదించగా ఒప్పందానికి విరుద్ధంగా అదనంగా డబ్బులు చెల్లించాలని ఇబ్బందులకు గురి చేశారని, ఇదేమని ప్రశ్నించినా అదనపు డబ్బులు చెల్లిస్తే తప్ప రిజిస్ట్రేషన్ చేయబోమని తిరకాసు పెట్టగా, బాధితుడు వినియోగదారుల సమాచార కేంద్ర జిల్లా కన్వీనర్ సుధాకర్‌కు సంస్థ తీరుపై ఫిర్యాదు చేశారు. దీంతో సంస్థ ప్రతినిధులకు రెండు మార్లు నోటీసులు పంపారు. రేరా చట్టం కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. వినియోగదారులను మోసం చేస్తే వినియోగదారుల సమాచార కేంద్రాన్ని సంప్రదించవచ్చని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని తెలిపారు.

గిరిజనుల ప్రకృతి పండుగ తీజ్

- గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలతో వేడుకలు
- ఈ నెల 30 నుంచి ప్రారంభం

మహబూబాబాద్ రూరల్, జూలై 28: గిరిజనుల సంప్రదాయ ప్రకృతి పండుగ తీజ్. ఈ పండుగను గోర్ బంజారాలు దేశ వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ప్రధానంగా పెళ్లి కాని యువతులు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. గిరిజనులు మేరామా భవానీ మాతను విశ్వ మాతృ సృష్టిగా కొలుస్తున్నారు. తండాల్లోని అమ్మాయిలు తమ భావి జీవితం దివ్యంగా ఉండాలని మొదటి గోధుమ గింజను పవిత్రంగా ఆచరించి సంపూర్ణ ఆరోగ్యం కలగాని తీజ్‌ను నిర్వహిస్తారు.

తీజ్ పండుగలో గిరిజన యువతులు (ఫైల్)

తీజ్ పండుగ నిర్వహణ

ప్రతి ఏడాది శ్రావణ మాసంలో పెళ్లి కాని యువతులు తండాలోని కారబారి, నసాబ్, డాయెసాబ్ అనుమతితో వేడుకలు నిర్వహిస్తారు. గోర్ బంజారాలు సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా10 రోజులపాటు పండుగ జరుపుకొంటారు. అన్ని రోజులు తండాల్లో శాకాహారం భుజిస్తారు. ఈనెల 30 నుంచి ఆగస్టు 8 వరకు ఘనంగా తీజ్ జరుపుకుంటారు. మూడో రోజు బోరడీ తీజ్‌తో అని ఆహ్లాదకరంగా వ్యవసాయ బావుల వద్ద ఆటలు ఆడుతారు. డమోళీ తీజ్, గణగోర్ తీజ్‌లను ఘనంగా నిర్వహిస్తారు. మొదటి రోజు గోధుమ గింజల నుంచి ప్రాంభించి 10వ రోజు మొలకలు వచ్చే వరకు గోర్ బంజారాలు ఘనంగా నిర్వహిస్తారు.

భక్తిశ్రద్ధలతో తీజ్ పండుగ



హర్యానాయక్, మానుకోట

గోర్ బంజారాలు కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో తీజ్ పండుగ నిర్వహిస్తారు. ప్రత్యేకంగా పెళ్లికాని అమ్మాయిలతోనే ప్రారంభించడం గిరిజన ఆచారం. ఒకే భాష, సంస్కృతి, సంప్రదాయంతో ఒకే వేషధారణ కలిగి తీజ్ జరుపుకొంటారు. గోధుమ గింజలకు మొలకలు రావడంతో వారు ఆనందంగా ఆటలు, పాటలతో సంతోషం వ్యక్తం చేస్తారు. అనంతరం తండా పెద్ద మనుషుల దీవెనలు తీసుకొని ప్రత్యేక పూజలు చేస్తారు.

మత్స్యకారులకు ఐడీ కార్డులు అందిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కృషి

గార్ల, జూలై 28: మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం మండలంలోని పుల్లూరులో గిరిజన మత్స్యకారులకు సొసైటీ ఐడీ కార్డులను ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు ,కాంగ్రెస్ నాయకులు భూక్యా నాగేశ్వరరావు మోహన్ ,సురేశ్, రవి, కిషన్, నాగేశ్, రమేష్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ దడువాయి కమిటీ

మహబూబాబాద్ రూరల్, జూలై 28: మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ దడువాయి సంఘం నూతన కమిటీని ఆదివారం మార్కెట్‌లో రాష్ట్ర అధ్యక్షుడు సరసాని సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా చింత ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శిగా బీసు అశోక్, కోశాధికారిగా దస్రు, సభ్యులుగా రాజు, కరుణాకర్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

అర్హులందరికీ రుణమాఫీ చేయాలి

కేసముద్రం, జూలై 28: అర్హులైన ప్రతి రైతుకు రూ.2లక్షల రుణ మాఫీ అమలు చేయాలని బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కొమ్మాల్‌రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. భూ కబ్జాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించేలా చట్టాలను చేయాలన్నారు. పెట్టుబడి సాయం వెంటనే విడుదల చేయాలన్నారు.

నేషనల్ కన్స్యూమర్ కమిషన్ జిల్లా చైర్మన్‌గా రాజ్‌కుమార్

మహబూబాబాద్ రూరల్, జూలై 28: నేషనల్ కన్స్యూమర్ కమిషన్ జిల్లా చైర్మన్‌గా మహబూబాబాద్‌లోని హనుమంతుని గడ్డకు చెందిన మంగళంపల్లి రాజ్‌కుమార్ నియమితులయ్యారు. ఆదివారం హైదరాబాద్ సారస్వత ప్రదేశ్ ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ కన్స్యూమర్ సంస్థ జాతీయ చైర్మన్ ఎల్ నాగేశ్వరరావు నియామకపత్రం అందించినట్లు పేర్కొన్నారు. అనంతరం రాజ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో కన్స్యూమర్‌లకు తమ హక్కుల గురించి తెలిసేవిధంగా అన్ని ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తామని, వస్తువులు కొనే విషయంలో వినియోగదారులు మోసపోకుండా అందరిని చైతన్యం చేస్తామన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

కేసముద్రం, జూలై 28: మండల కేంద్రంలోని గిర్నితండాలో ఆదివారం పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు చేశారు. 15 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసినట్లు ఎస్సై మురళీధర్‌రాజ్ తెలిపారు. గుడుంబా నియంత్రణకు యువత కృషి చేయాలని కోరారు.

శతాధిక వృద్ధురాలి మృతి

పాపమ్మ (ఫైల్)

డోర్నకల్, జూలై 28: మండలంలోని తోడేళ్ల గూడెనికి చెందిన శతాధిక వృద్ధురాలు పిప్పళ్ల పాపమ్మ (120) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. పాపమ్మకు ఒక కుమారై ఉన్నారు. మృతురాలు సుమారుగా 120 సంవత్సరాలు ఉంటాయని గ్రామస్తులు తెలిపారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

కొత్తగూడ, జూలై 28: ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఆదివారం వనప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య తన గార్డెన్‌లో రెండు పోకవక్క మొక్కలను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ప్రకృతిని ప్రేమించి, భవిష్యత్ కోసం స్వచ్ఛమైన ప్రాణ వాయువు కోసం మొక్కలను విరివిగా పెంచి, అడవులను కాపాడాలన్నారు.

రోడ్లపై గుంతలు పూడ్చాలి

చిన్నగూడూరు, జూలై 28: మండల కేంద్రంలోని రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. దాశరథ సెంటర్ నుంచి బొడ్రాయి బజార్ వరకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చినుకులు పడితే గుంతల్లోకి నీరు చేరి దుర్గంధం వస్తోందని వాహనదారులు వాపోతున్నారు. జీపీ అధికారులు చొరవచూపి మండల కేంద్రంలో అంతర్గత రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని కోరుతున్నారు.

మున్సిపల్ కౌన్సిలర్ స్రవంతి మృతి

నివాళులర్పిస్తున్న రెడ్యానాయక్

చిన్నగూడూరు (మరిపెడ), జూలై 28: మరిపెడ నాల్గవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మాచర్ల స్రవంతి అనారోగ్యానికి గురై హైదరాబాద్‌కు తరలిస్తుండగా ఆదివారం మృతి చెందారు. డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ స్రవంతి పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రెడ్యా వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూర కుమారి, నాయకులు మహేందర్‌రెడ్డి, వెంకన్న, ఆయూబ్ పాషా తదితరులు ఉన్నారు.

చిన్నగూడూరులో

చిన్నగూడూరు: మండలంలోని విస్సంపల్లికి చెందిన జాల ప్రవళిక అనారోగ్యంతో (కిడ్నీ వ్యాధితో)ఆదివారం మృతి చెందగా, విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రవళిక మృతదేహం వద్ద నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రెడ్యా వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నర్సింహులపేట, జూలై 28: మండలంలోని లోక్యతండా గ్రామ పంచాయతీ పరిధి పాండ్యతండాకు చెందిన గుగులోత్ సుదర్శన్ మృతి చెందగా, మృతుడి స్నేహితులు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ. 25వేల ఆర్థిక సాయం అందజేశారు. దోమల యాదగిరి, గుగులోత్ తిరపతి, భారి లక్ష్మీనర్సు, పొన్నం సురేశ్, రావుల యాకయ్య, కొండ్రెడ్డి కరుణాకర్‌రెడ్డి, కొంపెల్లి సురేశ్, ఆకుతోట సతీశ్, కే కిరణ్, నిమ్మల నరేశ్, పోన్నవ శ్రీకాంత్, రమేశ్, శంకర్, జంపయ్య, యాకయ్య ఉన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న మిత్రులు